

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 17, సెప్టెంబర్ 2025

4 పేజీలు



# వృద్ధ మహిళలకు అండగా అఖిలపక్షం

**అధికార పార్టీ అండతో పెట్రేగిపోతున్న పోలీసులు.**

**తిరుపతి నగరంలో భూకబ్జాలకు చోటివ్వం**

**సంపూర్ణమ్మ స్థలం కాపాడేందుకు కడ దాకా పోరాటం.**

**ఎమ్మెల్యే ఇంటి ముట్టడికైనా వెనకాడం**




తిరుపతి సెప్టెంబర్ 16 మనం న్యూస్: అతివేగంగా విస్తరిస్తున్న తిరుపతి నగరంలో భూకబ్జాలకు అంతులేకుండా పోతోందని అధికార పార్టీ అండదండలతో, పోలీసులు తోడ్పాటుతో మహిళలు, పేదల స్థలాలే లక్ష్యంగా ఈ కబ్జాలు సాగుతున్నాయని వీటికి చరమగీతం పాడేందుకు ఎంతటి పోరాడానికైనా సిద్ధంగా ఉంటామని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎస్ ఎల్ వి నగర్ లో సంపూర్ణమ్మ స్థలం వద్ద ఆఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐ, సిపిఎం, వైసీపీ, జనసేన,బిఎస్పి నేతలు పాల్గొని భూకబ్జాలకు వ్యతిరేకంగా జరిగే ఎలాంటి ఉద్యమాలకైనా తాము మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. సమావేశం లో పాల్గొన్న సిపిఐ, సిపిఎం కార్యదర్శులు, పి. మురళి,, వి. నాగరాజు లు మాట్లాడుతూ, వడమాల పేటకు చెందిన సంపూర్ణమ్మ 40 సంవత్సరాలు మునుపు తిరుపతి ఎస్ ఎల్ వి నగర్ లో స్థలము కొనుగోలు చేసి నేటికీ తన ఆధీనంలో ఉన్నా , 2005 లో ఎక్కడో కొనుగోలు చేసిన స్థల డాక్యుమెంట్లను అడ్డుపెట్టుకుని ఈ స్థలం కబ్జాకు పూనుకోవడం దుర్మార్గమన్నారు . భూకబ్జా దారుల ఆగడాలను నిరసిస్తూ, సంపూర్ణమ్మ స్థలం కాపాడాలని, గత సంవత్సరం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అడ్డుకట్ట వేశామని, అయినా మరోసారి ప్రస్తుత అధికార పార్టీ అండతో పెట్రేగి పోవడం నీచాతి నీచమన్నారు. భూకబ్జాల మీద ఇటీవల సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వీటిని అడ్డుకట్ట వేసేందుకు ఎంతటి పోరాటం కైనా సిద్ధపడి అడ్డుకట్ట వేయాలని తీర్మానించిన విషయం సందర్భంగా వారు తెలిపారు. తిరుపతిలో కొందరు భూ కబ్జాదారులు భూ దాహంతో పగటి వేషగాళ్ళు లాగా పార్టీలు మారినప్పుడల్లా తాము పార్టీ పిరాయించి తమ కబ్జాలను నిరాటంకంగా కొనసాగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని పేర్కొన్నారు. తిరుపతిలో నిరుపేదల కోసం ప్రభుత్వ భూములు, మిగులు భూములు కబ్జా కు గురి కాకుండా వేలాది ఎకరాలు 30 వేల మందికి పైగా ఇంటి స్థలాలు ఇప్పించి స్వంతింటి కల నెరవేర్చిన ఘనత కేవలం వామపక్షాలకే దక్కుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అయితే అమాయకులైన మహిళలు, పేదలు,మధ్యతరగతి ప్రజల ఉద్యోగుల,, స్థలాల జోలికొస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. వృద్ధ మహిళలకు అండగా నిలిచాడని దుగ్గ తోనే సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ పై దొంగతనం కేసులో జైలుకు పంపడం తిరుపతి పోలీసుల నిర్వాకానికి పరాకాష్ట అన్నారు. జనసేన సీనియర్ నేత, తిరుపతి భూ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుట్టా నాగరాజు రాయల్ మాట్లాడుతూ స్థలం కు అసలైన యజమానులను పక్కన బెట్టి అవినీతి, అక్రమాలకు చోటిస్తూ పోలీసులు, రెవెన్యూ అధికారులు వ్యవహరించడం దారుణం అన్నారు. గత ప్రభుత్వంలోనే తాము ఈ స్థలానికి సంబంధించి సంపూర్ణ హక్కులు సంపూర్ణమ్మకే ఉన్నాయని అధ్యయనం చేసిన తర్వాతనే తాము వారి తరపున పోరాడామని పేర్కొన్నారు..అయితే ఈ ప్రభుత్వంలో సైతం సంపూర్ణమ్మకు ఎలాంటి అన్యాయం జరిగినా ఆమె వైపే తాము నిలబడతామని వెనకడుగు వేసే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు.

రైతు సంఘ నాయకులు డాక్టర్ టి. జనార్ధన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి పలువురి భూములు కబ్జాకు దోహదపడిందని ప్రభుత్వం మారినా నేటికీ కబ్జాలు కొనసాగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ సదస్సులో భూకబ్జాలపై అర్జీలు తీసుకుని ఆరు నెలలైనా నేటికీ సంపూర్ణమ్మ భూమి సమస్య ప్రభుత్వం దృష్టికి రాలేదానని ప్రశ్నించారు.

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జె.వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ రెవిన్యూ,పోలీసులకు లంచాలు ఇచ్చి భూ కబ్జాదారులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నారని వాటి వ్యతిరేకంగా తాము సైతం నిలబడతామని భరోసాఇచ్చారు వైసీపీ నేత వాసు యాదవ్ మాట్లాడుతూ తిరుపతిలో భూకబ్జాలకు తమ పార్టీ సైతం వ్యతిరేకంగా నిలబడి ఉద్యమాల్లో పాలు పంచుకుంటుందని పేర్కొన్నారు. కమిటీ తరఫున జరిగే ఉద్యమాల్లో తమ పార్టీ కూడా భాగస్వామి అవుతుందని పేర్కొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ మాట్లాడుతూ తాను తమ సమీప బంధువున వృద్ధ మహిళకు అండగా నిలిచినందుకే తనను జైలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తన కుటుంబానికి వెన్నంటే నిలుస్తున్న ఆఖిల పక్ష నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పరిశోధక విద్యార్థిని కీర్తన, నీరజ సంపూర్ణమ్మ,చంద్రశేఖర రావు, తదితరులు మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయం తిరపతిలో మరెవరికీ జరగకుండా కాపాడాల్సిన బాధ్యత అఖిలపక్ష నాయకులదేనని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉల్లంగిస్తే తీవ్రంగా పరిణామాలు వుంటాయని పలువురు ఈసందర్బంగా తెలిపారు. ఈ సమావేశంలో వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరెడ్డి, శంకర్ రాజు, నిరంజన్ నాయుడు, రెడ్డప్ప నాయుడు, శాంతమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు వారపు సంతలో పోలీసులు పహారా!

**సి .ఐ కృష్ణమోహన్!**



పూతలపట్టు సెప్టెంబర్ 16 (మనం న్యూస్): మండల కేంద్రమైన పూతలపట్టులో ప్రతివారం మంగళవారం జరుగు వారపు సంతల అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్న దృష్టిలో ఉంచుకుని పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ ప్రత్యేక పోలీసుల పహారా ఏర్పాటు చేసినట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు సందర్భంగా చిత్తూరు జిల్లా నూతనంగా నియమితులైన జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డు డి నీ మొదలైన సంఘటన తెలిసిందే జల్బా ఎస్పీ కూడా గంజాయి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు సీఐ కృష్ణమోహన్ తెలిపారు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటుందని ఆయన అన్నారు ఇందులో భాగంగానే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ముఖ్యంగా గంజాయి అరికట్టడంలో ముఖ్యపాత్ర వహిస్తామని గంజాయి అమ్మే వారి పై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నట్లు ఆయన తెలిపారు గంజాయి తాగిన గంజాయి అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు గంజాయి తాగడం వలన శరీరంలోని అవయవాలు చెడిపోయి మరణించేఅవకాశ ముందని ఆయన తెలిపారు దీని ప్రభావం శరీరంలో కిడ్నీలు లివర్లో నరాలపై ఎక్కువగా ప్రభావం చూపుతుందని దానికి జోలికి వెళ్ళకుండా యువత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన కొనియాడారు దేనికి తోడు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సంతలో కూరగాయలు కొనడానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వస్తూ ఉంటారని అదే అదునుగా భావించిన కొంతమంది దోపిడి దొంగలు వాహనాలపై నిఘాబెట్టి కూరగాయలు కొనడానికి కొంతమంది స్కూటర్లో వచ్చి ఆ స్కూటర్ను ఎక్కడ పెడతారో దానిని గుర్తించుకొని వారు సంతలోకి కూరగాయలు కొనడానికి వెళ్లిపోయినప్పుడు అదే అదునుగా భావించిన ఈ స్కూటర్ దొంగలో వారికి తెలియకుండా సంతలో అంత మంది జనాలు ఉన్న ఏమాత్రం పట్టించుకోకుండా స్కూటర్లను దొంగలించకపోతున్న సంఘటన తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు కూరగాయలు కొని వచ్చేలోపే స్కూటర్లను దొంగలించకపోయే ముఠాలపై నిక ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు అలాంటి వ్యక్తులను పట్టుకోవడం కోసం సంత పురవీధుల గుండాసహారా ఏర్పాటు చేసి ముఖ్యంగా వాళ్ళని పట్టుకునే తీరుతామని ఆయన తెలిపారు దొంగతనాలకు అలవాటైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు మండలంలో పూతలపట్టులో ప్రతి మంగళవారం జరుగు వారపు సంతలో చుట్టుపక్కల మండలాలైన పాకాల తవణంపల్లి చిత్తూరు పలమనేరు నుండి కూడా తమ చిన్న ఆటోలో వాహనాల ద్వారా కూరగాయలు తెచ్చి వ్యాపారాలు చేసుకుంటూ వెళుతూ ఉంటారని ఆయన అన్నారు అందువలన జనాలు అధికంగా ఉంటారని ఆయన అన్నారు దీని దృష్ట్యా కొంతమంది దోపిడి దొంగలు అదే అదనంగా భావించి ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు ఎలాంటి వారినైనా సరే ఖచ్చితంగా పట్టుకుని తీరుతామని వారికి కఠినమైన శిక్ష విధిస్తామని ఆయన పేర్కొన్నారు అలాంటి దొంగలను పట్టుకోవడం కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఇందులో ఎలాంటి రాజకీయ నాయకులకు సంబంధం లేకుండా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు జిల్లా ఎస్పీఆదేశాల మేరకు పక్కా ప్రణాళిక రూపొందించమని ఇలాంటి దొంగలు ఏమాత్రం తప్పించుకోలేరని ఆయన పేర్కొన్నారు.

# భద్రతతో కూడిన రహదారి అలవాట్లు

**తిరుపతిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించిన హెూండా మోటార్‌సైకిల్ & స్కూటర్ ఇండియా**

**రోడ్డు భద్రతపై దృక్పథంలో మార్పు తీసుకురావడానికి, 2400కి పైగా పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బందిని చేర్చుకున్నారు**







తిరుపతి సెప్టెంబర్ 16 (మనం న్యూస్ ) హెూండా మోటార్‌సైకిల్ %ు% స్కూటర్ ఇండియా తన రోడ్డు భద్రత అవగాహన ప్రచారాన్ని తిరుపతికి తీసుకువచ్చింది. ఈ సందర్భంలో శ్రీ గగన్ హై స్కూల్, శ్రీ విద్యానికేతన్ ఇ.ఎం. హై స్కూల్ మరియు శ్రీ పద్మావతి విద్యానికేతన్ ఇ.ఎం. %ు% టి.ఎం. హై స్కూల్ విద్యార్థులను భాగస్వామ్యం చేసింది. 2400కి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం, క్రమబద్ధమైన శిక్షణ మరియు ఇంటరాక్టివ్ లెర్నింగ్ ద్వారా బాధ్యతాయుత రహదారి వినియోగ సంస్కృతిని బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్తు రైడర్లు మరియు పౌరులను తీర్చిదిద్దడంలో ప్రారంభ దశ విద్య యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ప్రత్యేకంగా హైలైట్ చేసింది. విద్యార్థులకు రోడ్డు భద్రతలోని ప్రాక్టికల్ అంశాలను పరిచయం చేశారు సరైన హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారుల నియమాలు, అలాగే వాస్తవ జీవిత పరిస్థితుల్లో ప్రమాదాలను ముందుగా అంచనా వేయడం. భద్రతను ఒక నియమంగా కాకుండా జీవన విధానంగా చూడాలని, అది వ్యక్తులకే కాకుండా సమాజానికీ రక్షణనిస్తుం దని HMSI పాల్గొనేవారిని ప్రోత్సహి ంచింది.“ఇలాంటి ప్రచారాల ద్వారా, రవాణాలోని అత్యవ సరమైన అవసరాల్లో ఒకదాన్ని తీర్చేందుకు %ఎమీా×% కృషి చేస్తోంది యువతలో రహదారిపై బాధ్యతతో కూడిన దృక్పథాన్ని పెంపొందించడం. ఈ లక్ష్యం కేవలం అవగాహనకే పరిమితం కాదుబీ దీర్ఘకాల ప్రవర్తన మార్పును పెంచడం, అందులో అవగాహనతో తీసుకున్న నిర్ణయాలు అలవాటుగా మారడం. పాఠశాలలు, కళాశాలలను చేర్చుకోవడం ద్వారా, HMSI యువత వాణిని ఇళ్లకు, సమాజాలకు తీసుకెళ్లి, తక్షణ పాల్గొనేవారిని మించి విస్తరించే మల్టిప్లయర్ ప్రభావాన్ని సృష్టిస్తోంది.తిరుపతిలో నిర్వహించిన ఈ కార్యక్రమం, రోడ్డు భద్రతా విద్యను సమాజంలో అనేక స్థాయిలలో సమగ్రంగా చేరుస్తున్న HMSI విస్తృత ప్రయత్నాల్లో ఒక భాగం. ప్రతి చర్య, భద్రతా విద్యను అందుబాటులోకి, అనుభవానికి దగ్గరగా మరియు ప్రభావవంతంగా మార్చే HMSIనిరంతర కృషికి బలం చేకూరుస్తోంది ు తద్వారా రవాణాలో బాధ్యతను కేంద్రంగా ఉంచే తరం రూపుది ద్దుతుంది. ఇలాంటి నిరంతర కార్యక్రమాలు రహదారిపై జాగ్రత్తగా చేసే చర్యలు స్వీయ రక్షణకే పరిమితం కాకుండా, చుట్టుపక్కల ఉన్న వారందరి భద్రతకు తోడ్పడతాయని గుర్తు చేస్తాయి.



## రైతులకు మేలు చేసే విధంగా కృషి చేయండి.

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**

తోట్టం బేడు, సెప్టెంబర్ 16,మనం న్యూస్.తంగేళ్లపాల్యం పి ఏ సీ ఎస్ చైర్మన్, సభ్యులు రైతులకు మేలు చేకూరే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. మంగళవారం తొట్టంబేడు మండలం తంగేళ్ల పాలెం పి ఏ సి ఎస్ చైర్మన్ భాస్కర్, సభ్యులు ధనంజయులు, బత్తయ్య,ప్రమాణస్వీకార కార్యక్రమంలోఆయన పాల్గొని చైర్మన్ కు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి రైతులకు ఉపయోగపడే ప్రతి పనిని ముందుండి చేయాలని సూచించారు. ముందుగాచైర్మన్, సభ్యులు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.



## “గణేష్ ఇరుముళ్ల పూజలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..”

**“ఎమ్మెల్యే మురళీమోహన్ ను ఘనంగా సత్కరించిన గణేష్ భక్తులు..”**

బంగారుపాళ్యం కాణిపాకం. సెప్టెంబర్ 16 మనం న్యూస్: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి మంగళవారం తెప్పోత్సవం సందర్భంగా గణేష్ మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో ఇరుముల్లు సమర్పించారు. సుమారు 60 మంది గణేష్ దీక్ష భక్తులు స్థానికులు, ఉభయదారులు ఆధ్వర్యంలో కల్యాణకట్ట మిద్దె పై ఉన్న మండపం నుంచి ఇరుముళ్ళు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లి”పూతలపట్టు శాసనసభ్యులు గౌ.డాక్టర్ కలికిరి మురళీమోహన్ గణేష్ దీక్ష ఇరుముళ్ళ పూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గణేష్ దీక్ష తీసుకున్న భక్తులు ఎమ్మెల్యే మురళీమోహన్ గారిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం ఈవో పెంచల కిషోర్, ఆలయ అధికారులు, స్థానిక నాయకులు, గణేష్ దీక్ష భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను సత్కరించిన మాపాక్షి గ్రామస్తులు..

చిత్తూరు : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారిని మాపాక్షి గ్రామస్తులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన ఝాన్సీ వెంకటేష్ యాదవ్ కు చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్ట్ ఇవ్వడంపై ధన్యవాదాలు తెలిపారు. గజమాల, పూల కిరీటం, కత్తితో సత్కరించారు. పార్టీ కోసం శ్రమించిన వారికి సరైన గుర్తింపు ఇచ్చారని, మున్ముందు పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బాబు, డివిజన్ ఇంచార్జీ దేవేంద్ర, నాయకుల రాధాకృష్ణ, ఎల్.బాబు, మురుగేష్ కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుక.

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16,మనం న్యూస్.భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిసత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను మంగళ వారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగాశ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్లో డాక్టర్లు, నర్సులు, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పేషెంట్లకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ సత్య కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీకి అనేక బాధ్యతలు నిర్వహించి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా సేవలందిస్తూ నిరంతరం కృషి చేస్తున్నాడని కొనియాడారు. కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు మేళా గారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా అధికారప్రతినిధి కొండేటి గోపాల్, హాస్పిటల్ కమిటీ సభ్యులు గరికిపాటి రమేష్ బాబు, మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్, సీనియర్లు కోనేటి అయ్యప్ప, అబ్బూరు పుల్లమ నాయుడు, కూనాటి నాగరాజు, లింగా బత్తిన గోపాల్, అమర్నాథ్, పుణ్యం ఢిల్లీ కుమార్, కన్నా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు చందు రాయల్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత నాయుడు, సజ్జా హరీష్, నారాయణ, గోవర్ధన్, కిరణ్ మణి, హుకుం సింగ్, వీరాస్వామి ఆచారి, రవి రాయల్, చోటు, తులసి, కుమార్, గిరిధర సాయి, చెంచు రెడ్డి, మారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిసారి తప్పుడు ప్రచారాలతో శ్రీవారి భక్తులు/ హిందువులు మనోభావాలతో

# ఆడుకునే కరుణాకర్ రెడ్డిని తిరుపతి నుంచి బహిష్కరించండి!





ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు

గొల్ల నరసింహ యాదవ్ గారు

అలిపిరి ఓల్డ్ బస్టాండ్ వద్దనున్న విగ్రహాన్ని గురించి మీడియాతో మాట్లాడుతూ........

టీటీడీ చైర్మన్ గా గతంలో రెండుసార్లు పనిచేసిన వ్యక్తి తిరుపతి శాసనసభ్యుడుగా పనిచేసిన వ్యక్తి ఈరోజు అలిపిరి బస్టాండ్ వద్ద ఎప్పుడో 20ఏళ్ల క్రితం కర్ణాటక కి సంబంధించిన వారు వారి సాంప్రదాయం ప్రకారం శనేశ్వర విగ్రహం ఆర్డర్ ఇచ్చి చెక్కించగా చెక్కిన వారు తర్వాత చనిపోయారు ఆర్డర్ ఇచ్చినవారు కూడా చనిపోయారు కానీ తిరుపతి నాస్తికుడు కొత్త డ్రామాకు తెర తీశాడు రాజకీయ లబ్ధి కోసం ఈ సనేశ్వర విగ్రహాన్ని మహావిష్ణు విగ్రహాన్ని తిరుపతి నాస్తికుడు పూజలు చేశాడు 20 ఏళ్ల క్రితం చెక్కించిన శిల్పులందరూ అక్కడే ఉండేవారు కానీ అలిపిరి బాంబ్ బ్లాస్ట్ తర్వాత వారందరినీ మార్చడం జరిగింది కానీ ఆ మార్చే క్రమంలో అన్ని శిల్పాలు మార్చారు గానీ ఇది పెద్ద శిల్పం చాలా బరువైన శిల్పమని ఇక్కడే వదిలేసారు కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా పని చేసేటప్పుడు కూడా ఆ శిల్పం అక్కడే ఉంది

దేవుడు పైన కూడా ఇంత కక్ష పెంచుకోవాలా ఈరోజు దేవుడి భక్తులు అందరూ కూడా కరుణాకర్ రెడ్డిని చీకొట్టే విధంగా కక్ష సాధింపులు చేస్తున్నాడు కరుణాకర్ రెడ్డిని తన మనుషులు మరియు బంధుమిత్రులు టీటీడీలో ఉన్నారని అతనే ప్రతినిత్యం చెప్పేవాడు ఎక్కడ బొమ్మ ఉన్నదని ఆ బొమ్మ అతను చైర్మన్ గా ఉన్నప్పుడు కూడా ఉన్నదని అతనికి బాగా తెలిసి కూడా ఈరోజు వచ్చి బొమ్మకు పూజలు చేసి ఎన్డీఏ ప్రభుత్వాన్ని, టీటీడీ చైర్మన్ ని, బోర్డు సభ్యులను నిందించడం తిట్టడం వెనుక నీ దురుద్దేశం శ్రీవారి భక్తులు హిందువులును టార్గెట్ చేస్తూ వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా నీ ప్రవర్తనలు అన్నీ కూడా శ్రీవారి భక్తులు గమనిస్తున్నారు జాగ్రత్త కరుణాకర్ రెడ్డి! ఈరోజు విగ్రహం దగ్గరికి నువ్వు వచ్చి ఇది మహావిష్ణువు విగ్రహం టీటీడీ అశ్రద్ధతో ఈ విగ్రహాన్ని ఇక్కడ పడవేశారని నీ దొంగ ఛానల్ సాక్షి టీవీని హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తప్పుడు ప్రచారాలు చేసే నిన్ను ఏమనాలి కరుణాకర్ రెడ్డి!

గతంలో నువ్వు మీ సమీప బంధువు ఆధారంగా శ్రీ వెంకటేశ్వర డైరీ ఫార్మ్ పై గోవులను చంపేశారని తప్పుడు ప్రచారాలతో అడ్డంగా దొరికి పోయావు అయినా గాని హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకే ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఇంకా కొనసాగిస్తున్నావు ఈరోజు దసరా ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా టీటీడీ పాలక మండలి సమావేశం జరుగుతుంటే నువ్వు శ్రీవారి భక్తులు మనోభావాలను దెబ్బతీసే విధంగా తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నావు నీకు రానున్న రోజుల్లో శ్రీవారు భక్తులు గట్టిగా గుణపాఠం చెపుతారు అని నేను భావిస్తున్నాను.

ప్రతిసారి కూడా కరుణాకర్ రెడ్డి శ్రీవారి భక్తులను హిందువులను మనోభావాలు దెబ్బతీసే విధంగా కావాలని టీటీడీని వివాదంలోకి లాగేందుకు పింక్ డైమండ్, గోశాలలోని గోవులు చనిపోయాయని, శనీశ్వరుని విగ్రహాన్ని పట్టుకొని మహావిష్ణు విగ్రహం అని ఇలా తప్పుడు ప్రచారాలతో శ్రీవారి భక్తుల మనోభావాలతో కరుణాకర్ రెడ్డి ప్రతిసారి కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ వారిని రెచ్చగొట్టే ద్వారనిలో తప్పుడు ప్రచారాలతో జిగదారుడు రాజకీయాల కోసం హిందువుల మనోభావాలతో ఆడుకునే వారిపై కోర్టులు సుమోటోగా తీసుకొని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఒక చైర్మన్ పాలక మండల సభ్యులు కు నువ్వు ఏ పొద్దు అయినా ఫిర్యాదు చేసావా ఇదిలా ఉన్నదని పోనీ టీటీడీ అధికారులు ఈవో, జేఈవో ఇంకా అధికారులు నువ్వు శ్రీవారి భక్తులు మనోభావాలను కాపాడే వాడివైతే వెళ్లి ఈవోకు, జే ఈ ఓ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఎందుకు అధికారులు దృష్టికి ఈ విషయాన్ని చెప్పకుండా నీ దొంగ ఛానల్ ని తీసుకొచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నావు నువ్వు ఫిర్యాదు చేసి వాళ్ల దానిపై చర్యలు తీసుకోకుంటే అప్పుడు నువ్వు మీడియాకు చెప్పి శ్రీవారి భక్తులు మనోభావాలను కాపాడే విధంగా చేసి ఉండొచ్చు కానీ నువ్వు అలా చేయలేదు ఆ విగ్రహం గురించి ఏమీ తెలియకుండా శ్రీవారి భక్తులను గందరగోళం ని గురిచేసి వారి మనోభావాలు దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకుని ఎవ్వరికి ఫిర్యాదులు చెయ్యకుండా ఈరోజు తప్పుడు ప్రచారానికి దిగావు నీకు నీ కుమారుడికి ఇంకా వేరే పనేలేదు హిందూ ధర్మ రక్షక సంస్థలు, కోర్టులు, అధికారులు చొరవ తీసుకొని హిందూ మనోభావాలను దెబ్బతీయాలని ఇలాంటి వ్యక్తులు వారి కుటుంబ సభ్యులు ఈ తిరుపతి నుంచి బహిష్కరించాలని కోరుకుంటున్నాను.

**ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ రవి నాయుడు గారు మాట్లాడుతూ...** కరుణాకర్ రెడ్డి మొదట నుంచి దేవుడిపై ఇప్పటికే చాలాసార్లు వివాదాలను సృష్టిస్తూనే ఉన్నారు. దేవుడు 2019 ఎన్నికల్లో గోర పరాజయం చూపించిన కూడా కరుణాకర్ రెడ్డి మారలేదు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి ఏడాదైనా కూడా ఇప్పటికీ ఇది మూడోసారి టీటీడీ విగ్రహాలపై వివాదం చేస్తున్నాడు ప్రజలను శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడు ఈయనకు దేవుడు ఊరికే సరి అయిన శిక్ష విధిస్తాడని నేను వెంకటేశ్వర స్వామి ప్రార్థిస్తున్నాను... ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఊక విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ....

కరుణాకర్ రెడ్డి గతంలో తిరుమలలో నల్లరాయి ఎక్కడుంటే మామూలు రాయి రెండు ఒకటేనని చెప్పి తిరుపతి నాస్తికుడుగా పేరు ప్రఖ్యాతులు పొందాడు అతను గురించి మనం ఎంత మాట్లాడుకున్నా తక్కువే అతనికి రాజకీయ లబ్ధి కోసం శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు కూడా సిద్ధమే ఇలాంటి వారిని తోటి హిందువులు కూడా తప్పుడు ప్రచారాలు చేసే వారికి రానున్న రోజుల్లో ఇంకా గుణపాఠం తెలుపుతారు అని తెలియజేశారు. తిరుపతి మున్సిపాల్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ మాట్లాడు.. కరుణాకర్ రెడ్డి దేవుడిపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన అతని డొల్లతనాన్ని అప్పుడే బయటపడిపోతుంది ఎందుకంటే అతను చేసేది ఫేక్ ప్రచారం కాబట్టి తిరుపతిలో అతను హిందు అని చెప్పుకొని ఇద్దరు పిల్లలకు క్రిస్టియన్ సాంప్రదాయంలో పెళ్లి చేసినటువంటి మొట్టమొదటి తిరుపతి నాస్తికుడుగా పేరు ప్రఖ్యాధులు సంపాదించారు ఇతను గురించి ఇంతకంటే మాట్లాడుకోవడం వేస్ట్ అని తెలిపారు..... తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ...

కరుణాకర్ రెడ్డి హిందూ మతాన్ని గౌరవించడు కానీ హిందువులకు నీతులు సూక్తులు చెప్తాడు నువ్వు క్రిస్టియన్ సాంప్రదాయాన్ని అభిమానించేటప్పుడు నువ్వు హిందూ ఎలా అవుతావు? నువ్వు హిందూ కాని పక్షంలో హిందూ మతానికి సంబంధించిన దేవుళ్ళు గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఎక్కడిది? కాబట్టి కరుణాకర్ రెడ్డి ఇదే నీకు శ్రీవారి భక్తునిగా చెప్తున్నాను ఇంకెప్పుడైనా హిందువులు మనోభావాలను దెబ్బతీసే విధంగా క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన నువ్వు హిందూ దేవుళ్ళ గురించి మాట్లాడితే ఊరుకోము జాగ్రత్త కరుణాకర్ రెడ్డి!తిరుపతి నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ జేబీ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... కరుణాకర్ రెడ్డి నీకు రానున్న రోజుల్లో శ్రీవారి భక్తులు నిన్ను తిరుపతి నుంచి తరిమికొట్టే విధంగా ప్రవర్తిస్తున్నావు హిందువులు దేవుళ్ళు గురించి క్రిస్టియన్ సాంప్రదాయాన్ని గౌరవించే నీకు ఏమి తెలుసు శనీశ్వరుని పట్టుకుని మహావిష్ణువు అని అడ్డంగా దొరికి పోయావు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే నీకు నీ పార్టీకి నీ కుటుంబానికి తిరుపతిలో పుట్టగతులు లేకుండా భూస్థాపితం అయిపోతారు ఇకనైనా మేలుకో దేవుడితో పెట్టుకున్న వాడు ఎవడు కూడా బట్ట కట్టిన దాఖలాలు లేవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ రెడ్డి, చిత్తూర్ రవిశంకర్, చెంగయ్య, శ్రీరామ్ బాబి, ముని రామ్, ఆవుల శంకరయ్య, శ్రీనివాసులు, గిరి, పురుషోత్తం, గోపాల్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల పక్షపాతి బొజ్జా తారకం వర్ధంతి సభ



తిరుపతి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : సమాజంలో మార్పు కోసం పేదల పక్షాన ఉంది అనేక ఉద్యమాలు చేసిన పేద ప్రజల పక్షపాతి బొజ్జా తారకం 9వ వర్ధంతి సభలో పలువురు వక్తలు నేను కొనియాడారు .నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితం చివరి వరకు దళిత , ఆదివాసీ ఇతర పేద వర్గాల సామాజిక మార్పు కోసం కృషిచేసిన పౌరహక్కుల ఉద్యమ నేత, ప్రముఖ న్యాయ కోవిదులు బొజ్జా తారకం తొమ్మిదవ వర్ధంతి మంగళవారం ఉదయం 10:30 గంటలకు ప్రముఖ కవి రచయిత గొడుగుచింత గోవిందయ్య అధ్యక్షతన స్థానిక యూత్ హాస్టల్ నందు సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న రిటైర్డ్ జిల్లా జడ్జి పి.గుర్రప్ప,మరో జిల్లా జడ్జి ఆనంద్, సిఐటీయు జిల్లా కార్యదర్శి కందారపు మురళి ,రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ టీ.విజయ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య హైకోర్టు న్యాయవాది పి. సంపూర్ణమ్మల పాల్గొని మాట్లాడుతూరెండు తెలుగు రాష్ట్రాలలో దళిత,ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని పాలకులు అమలు చేయడంలో బాధ్యతారహితంగా వ్యవహరించినప్పుడల్లా ఒకవైపు ప్రజా ఉద్యమాలు మరోవైపు న్యాయపోరాటం ద్వారా ప్రజల్ని చైతన్యవంతులు చేసి హక్కుల్ని సాధించడంలో ముందు వరుసలో నిలిచిన మహా నేత బొజ్జా తారకం అని గుర్తు జేశారు.

విరసం వ్యవస్థాపక సభ్యులుగా ,పౌరహక్కుల సంఘం ఉమ్మడి రాష్ట్రం ఉపాధ్యక్షులుగా ,ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులుగా, ఎమర్జెన్సీ కాలంలో రెండు సంవత్సరాలు జైలు జీవితం గడపడం ,లక్షలాదిమంది ప్రజల్ని చైతన్యవంతులు చేసిన చరిత్ర వీరిది ముఖ్యంగా పోలీసులు అరెస్టు చేస్తే ఏం చేయాలి కులం వర్గం నాలాగే గోదావరి నది పుట్టిన గొంతుక నేల నాగలి మూడు ఎద్దులు అన్న వీరి రచనలు రెండు తెలుగు రాష్ట్రాల్లో బాగా ప్రాచుర్యం పొందినాయి కారంచేడు, చుండూరు ,లచ్చంపేట, బండ్లపల్లి లలో పెత్తందారులు దళితుల పైన జరిపిన అత్యాచార సంఘటనలో ముద్దాయిలకు శిక్షలు వేయడంలో రాజీలేని పోరాటాల నిర్వహించిన చరిత్ర బొజ్జా తారకం ది అని వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగి పుష్పరాజ్ టీటీడీ ఎస్సీ .ఎస్టీ .ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్: ప్రసాద్ రావు, రిపబ్లికన్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏ.సుబ్రహ్మణ్యం బొజ్జా తారకం కాలనీ ప్రజలు ఆర్ఎంఎస్ గురప్ప నాగేంద్ర రాజేష్ బాబు, హరిబాబు, దేశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను

# మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



తిరమల,సెప్టెంబర్ 16, మనం న్యూస్:తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా రెండోవసారి బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ సింఘాల్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతికి చెందిన టీడీపీ నాయకులు మంగళవారం రోజున తిరుమలలోని ఈవో క్యాంపు కార్యాలయం నందు మార్యాదపూర్వకంగా కలసి దుస్సాలవతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో ఉన్న స్థానికులకు గత కొంత కాలంగా కొన్ని సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి శ్రీధర్ వర్మ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, కోడూరు బాలసుబ్రమణ్యం, సూర సుధాకర్ రెడ్డి, బి.జి కృష్ణ యాదవ్, మన్యం శ్రీనివాసులు, బి.జి ఆనంద్ యాదవ్, రామూర్తి రాయల్, పెరుమాల్ మధు, తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధానకార్యదర్శి శివ షణ్ముగం, వెంకీ, ఆనంద్ బాబు, దేవరాజ్ మరియు తిరుమల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాల రామయ్య నాయుడు మృతదేహానికి నివాళులు

ఘటించిన వైసిపి నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి!



పూతలపట్టు సెప్టెంబర్ 16 (మనం న్యూస్): పూతలపట్టు మండలం అమ్మే పల్లె కొత్తూరు గ్రామానికి చెందిన పాల రామయ్య నాయుడు సోమవారం రాత్రి మృతి చెందడంతో మంగళవారం ఉదయం పూతలపట్టు వైసిపి మహిళా విభాగ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతుడు భార్య పిల్లలను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పారు ఆయన మృతి చెందడం చాలా బాధాకరమని ఆమె విచారం వ్యక్తం చేశారు

## నగరిలో ఘనంగా 'జీవన జ్వాల' సంస్థ వార్షిక సర్వ సభ్య సమావేశం




పుత్తూరు సెప్టెంబర్ 16 మనం న్యూస్ : చిత్తూరు జిల్లా నగరిలో ఘనంగా జీవన జ్వాలా సర్వసభ్య సమావేశం మంగళవారంఘనంగా జరిగిందిదశాబ్దాల కాలంగా కట్టు బానిసలుగా కార్మిక జీవనంలో మగ్గుతున్న అమాయకులను రక్షించి వారికి పునరావాసం కల్పించి సమాజంలో మమేకం చేయడమే ముఖ్య ఉద్దేశ్యంగా 'జీవన జ్వాల" సంస్థ 2019 సంవత్సరంలో స్థాపించబడింది. ఈ సంస్థ నిర్విరామంగా పని చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సుమారుగా 900 పైగా అమాయక కార్మికులను వెట్టిచాకిరి బంధనాల నుండి విముక్తి కలిగించింది. ఈ సందర్భంగా విముక్తి పొందిన సుమారు 400 మంది విముక్తి పొందిన కార్మికులతో చిత్తూరు జిల్లా నగరిలోని %చీ.వా.చీ% ఫంక్షన్ హాల్ నందు వార్షిక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విముక్తి చెందిన కార్మికులు వెట్టిచాకిరిలో వారు ఎదుర్కొన్న శ్రమలను సభాముఖంగా తెలయపరచారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా పాల్గొన్న నగరి %=ఙూ% అనుపమ మాట్లాడుతూ కార్మికులను విముక్తి చేయడమే కాకుండా తదుపరి శాశ్వత జీవనోపాధిని కలిగించాలని, అందుకుగాను ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన నగరి %ఐ.వ్యూ% మహమ్మద్ విముక్తి పొందిన కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ పోలీసు శాఖా తరపున ఎటువంటి సహాయం అందించడానికైనా సిద్ధంగా ఉంటామని, సమాజంలో బానిసలుగా పనిచేయించేవారిపై చట్టపరమైన చర్యలుంటాయని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు భారతి గారు సభను దేశించి మాట్లాడుతూ తోటి మనుషులను వెట్టిచాకిరి పనులు చేయించడం క్షమించరాని నేరమని, సాటి మనుషుల పట్ల, పిల్లలతో అసభ్యంగా ప్రవర్తించినా న్యాయ పరంగా కఠిన శిక్షలుంటాయ.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష రూ.6లక్షల జరిమానా

తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 16,మనం న్యూస్:ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 28/2016 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల వెస్ట్ బీట్, చీకిమానుకోన పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, విల్లుపురం కు చెందిన ఎల్. సేతు , కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## ప్రభుత్వ ఐటీఐ నందు ప్రవేశాల కొరకు దరఖాస్తు ఆహ్వానం



శాంతిపురం మండలం సెప్టెంబర్ 16 మనం న్యూస్ :ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) శాంతిపురం నందు 4వ దఫా ప్రవేశాల కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఐటీఐ.ఎపి. జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 27వ తేదీ లోపు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఐ. శేషారెడ్డి గారు తెలిపారు.దరఖాస్తు చేసిన అభ్యర్థులు 28-09-2025 సాయంత్రం 2:00 గంటల లోపు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం కార్యాలయంలో హాజరై ధృవీకరణ చేయించుకోవలసి ఉంటుంది.తదుపరి 29-09-2025 ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపారు.

## కష్ట జీవి ఉమాదేవి మృతి తీరనిలోటు

నేడు అడవిపల్లిలో వైకుంఠ సమారాధన



కురబలకోట, సెప్టెంబరు 16, మనం న్యూస్: కురబలకోట మండలంలోని కడప క్రాస్ గ్రామంలోని అడవిపల్లికి చెందిన ఎస్. ఉమాదేవి ఆకస్మిక మృతి బందుమిత్రులను తీవ్రంగా కలచివేస్తోంది. ఈమెది సాధారణ రైతు కుటుంబం. ఆమెకు ప్రేమ కుమార్, ప్రేమ కుమారి ఇద్దరు బిడ్డలు. పొలాల్లో చెమట చుక్కల్ని చిందిస్తూ కష్టార్జితంతో ఇద్దరి బిడ్డలను బాగా చదివించి ప్రయోజకులను చేసింది. మరో వైపు కుటుంబ భారాన్ని భుజాలపై మోసింది. కూతురు అల్లుడు లండన్ వెళ్లి ఉద్యోగం చేయడం వెనుక ఈమె కృషి పట్టుదల లేకపోలేదు. కుటుంబాన్ని ముందుకు నడిపించడంతో పాటు బిడ్డల పట్ల కలలను సాకారం చేసుకుంది. ఆమె కూడా రెండు మార్లు విమానం ఎక్కి లండన్ (యుకె) వెళ్లి ఆనందాన్ని ఆస్వాదించింది. కలలో కూడా ఊహించని విధంగా ఈమె విమానం ఎక్కి లండన్ వెళ్లి రావడం అప్పట్లో పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. గర్వకారణంగా కూడా నిలచింది. జీవన యాత్రలో శ్రమించడంతో పాటు కోలాటంపై కూడా మమకారం పెంచుకుంది. ఇష్టంగా కోలాటంలో పాల్గొనేది. కోలాటం అంటే పరిసర ప్రాంతాల వారికి ఆమె గుర్తుకు వచ్చేది. ఆడి పాడి సంబరపడేది. మరో వైపు శివనామస్మరణ చింతనలో గడిపేది. దైవ భక్తిలో మునిగితే లేది. ఆధ్యాత్మికతను పంచిపెట్టిన మనిషి. జీవితాన్ని ధర్మపథంలో నడిపించింది. ఇలాంటి ఎన్నో తీపి గురుతులు కలిగిన ఆత్మీయురాలు మంచి మనిషి గుండెపోటుతో ఆకస్మికంగా కన్ను మూయడం బందు మిత్రులను కలవరపెట్టింది. కష్ట సుఖాల్లో కుటుంబానికి తోడు నీడగా నిలచిన తల్లిని కోల్పోయిన బిడ్డలు మరో వైపు కుటుంబ సభ్యులను కలచివేసింది. ఆమె జ్ఞాపకాలు మరుపులేనివిగా నిలచి ఉంటాయని బావోద్వేగంతో గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు. బుధవారం స్వగ్రామం అడవిపల్లెలో వైకుంఠ సమారాధన (పెద్ద కర్మ) నిర్వహిస్తున్నట్లు భర్త ఎస్. వెంకట్రమణారెడ్డి కుమారుడు సి. ప్రేమ కుమార్ రెడ్డి, కుమార్తె సి. ప్రేమ తెలిపారు.

## ప్రభుత్వ విధానాలతో ప్రైవేట్ పాఠశాలల బాటపడుతున్న విద్యార్థులు

ఉపాధ్యాయులు సమైక్యంగా పోరాటానికి సన్నద్ధం




పుత్తూరు, సెప్టెంబర్ 16, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలతో లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకు కారణమవుతోందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆగ్రహంగా పేర్కొంది. సోమవారం రాత్రి పుత్తూరులో ఉపాధ్యాయులు, విద్యా రంగ నిపుణులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కలిసి విద్య, ఉపాధ్యాయ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం రణభేరి ప్రచార బైక్ జాతా ర్యాలీ నిర్వహించారు.సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగంలో చేపట్టిన ప్రయోగాలు దుష్పరిణామాలకు దారి తీసిన నేపథ్యంలో, ప్రస్తుత ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో పాఠశాలలను పునర్వ్యవస్థీకరించడం వల్ల మొత్తం 9 రకాలైన పాఠశాలలు ఏర్పడినట్లు తెలిపారు. దీని ప్రభావంగా అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారడంతో పాటు, సుమారు మూడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేట్ పాఠశాలలకు మారిపోయారని పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వ విధానాలే కారణమని వారు ఆరోపించారు.అలాగే, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా అనవసరంగా అనేక యాప్‌లు, డిజిటల్ ప్రక్రియలతో ప్రభుత్వమే వారిని వేదిస్తోందని, దీని వల్ల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులను పూర్తిగా బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి వాహన మిత్రకు దరఖాస్తు చేసుకోండి: ఎంపీడీవో గిడ్డయ్య



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 16 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాహన మిత్ర సంక్షేమ పథకానికి అర్హులైన వారు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15 వేల రూపాయలను వాహన మిత్ర లబ్ధిదారుల బ్యాంకు ఖాతా లలోకి జమ చేయనున్నట్లు తెలిపారు. ఆయా పంచాయతీల పరిధిలో ఉన్న సచివాలయాలలో ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు వాహనమిత్రలు దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులు దరఖాస్తుదారుల ఫీల్డ్ వెరిఫికేషన్ను 22వ తేదీ లోపల పూర్తిచేయాలన్నారు . అర్హుల తుది జాబితాను ఈ నెల 24వ తేదీన ఆయా గ్రామ సచివాలయలలో ప్రకటించాలని ఆదేశించారు.అప్లికేషన్ ఫామ్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ ఆర్ సి, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబర్, ఇన్సూరెన్స్ కాపీ, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లతో ఆయా సచివాలయం పరిధిలో దరఖాస్తు చేసుకోవాలని వాహన మిత్ర పథకం లబ్ధిదారులకు సూచించారు.

## కాన్సర్ రక్షణ కవచం ఓజోన్: డాక్టర్ బి కోటేశ్వరయ్య




పుత్తూరు సెప్టెంబర్ 16. మనం న్యూస్: మానవులను క్యాన్సర్, కంటిచూపు మొదలైన ప్రమాదకరమైనటువంటి జబ్బుల నుండి ఓజోన్ పొర కాపాడుతుందని డాక్టర్ బి. కోటేశ్వరయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో సైన్స్ విభాగాలు ఓజోన్ దినోత్సవం ను నిర్వహించారు...ఈ సభలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య మాట్లాడుతూ ఫ్యాక్టరీల నుంచి, ఎయిర్ కండిషన్లు, రిఫ్రిజిరేటర్లు తదితర వస్తువుల నుండి వెలువడే రసాయనాల వల్ల భూమి చుట్టూ రక్షణ కవచంలా ఉండే ఓజోన్ పొర దెబ్బతింటుందని అన్నారు. ఓజోన్ పొర క్షీణిస్తే చర్మ క్యాన్సర్, కంటి జబ్బులు, పంటలకు రోగాలు వస్తాయని: ఓజోన్ పొరను కాపాడాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పచ్చదనాన్ని పెంచాలని ఇతర వక్తలు తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థిని విద్యార్థులు కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. హరిబాబు, డాక్టర్ సామ్ సన్ రాజు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజన, డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, డాక్టర్ షర్మిల, డాక్టర్ శంకర్రావు, డాక్టర్ విష్ణుప్రియ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## బోయకొండ కొండక్రింద గల షాపింగ్ కాంప్లెక్సులు భహిరంగ వేలం.



చౌడేపల్లి సెప్టెంబర్ 16 మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు షాపు, రూముల వ్యాపారం చేసుకునేందుకు బహిరంగ వేలం వేశారు అమ్మవారి దేవస్థానం కొండ కింద భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నందలి రూములను వ్యాపారం చేసుకునేటకు లైసెన్స్ హక్కులు మంజూరి నిమిత్తం సెప్టెంబర్ 16 నుండి సెప్టెంబర్ 18 తేదీ వరకు కొండ కింద గెస్ట్ హౌస్ నందు బహిరంగ వేలం మరియు స్టీలు టెండర్ నిర్వహించబడినని గతంలోనే దేవస్థానం ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. షాపులో టెండర్ కొరకు దరఖాస్తు తో పాటు 20 వేల రూపాయలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం, దిగువపల్లి పేరిట పుంగనూరులో చెల్లుబాటు అయ్యే విధంగా బ్యాంకు డిడి సమర్పించాలని తెలియజేశారు. ఈ టెండర్ కాలము మొదటి సంవత్సరం 2025-26,2026-27,2027-28 ఏడాదికేడాది ముందస్తుగా బాడుగ చేయించవలెను. లైసెన్స్ దారుడు షాపు నందు మత్తు పదార్థాలు ప్రభుత్వ నిషేధిత పదార్థాలు విక్రయించరాదు. అట్లు విక్రయం చేసిన యడల దేవస్థానము అధికారులు లైసెన్స్ ను రద్దు పరిచే అవకాశాలు ఉన్నాయి. మొదటి రోజు 45 షాపులకు ధరఖాస్తులు అందాయని, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.

# కళలకు కాణాచి కొత్తపల్లిమిట్ట పాఠశాల విద్యార్థులు ప్రతిభ





ఎస్ఆర్ పురం సెప్టెంబర్ 16 మనం న్యూస్: మండలంలోని 49, కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో లలిత కళలలో ప్రతిభావంతులైన పిల్లలను ప్రధానాచార్యులు శ్రీమతి శాంతి గారు సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లా స్థాయిలో కార్వేటినగరంలో జరిగిన కళోత్సవము పోటీలలో వివిధ భాగాలలో పాఠశాల పిల్లలు ప్రతిభ చూపించడం చాలా గర్వకారణం అని పల్లెటూరి పిల్లలు జిల్లాస్థాయిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు తెచ్చుకోవడం మన పాఠశాల గొప్పతనంగా ఆమె అభివర్ణించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "శరీర దృఢత్వానికి ఆటలు ఎంత ముఖ్యమో మానసిక వికాసానికి లలితకళలు అంతే ముఖ్యమని" దానిని ఉపాధ్యాయులు గుర్తించి పిల్లలలో నిద్రాణమై(దాగిఉన్న)ఉన్న శక్తులను బయటకు తెప్పించడానికి కృషి చేయాలని సూచించారు.వాద్య సంగీతంలో వ్యక్తిగత పోటీలలో డప్పు వాయించడంలో జిల్లా స్థాయిలో పి. ప్రవీణ్ కుమార్ పదవ తరగతి మొదటి స్థానంలో నిలిచాడు. అక్టోబర్ 23,24 తేదీలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించు కళా ఉత్సవ్ 2025 పోటీలలో ప్రవీణ్ పాల్గొనవలసి ఉంటుంది అని వారు తెలిపారు.వాద్య సంగీతం బృందం ఆర్కెస్ట్రా జానపద పోటీల విభాగంలో భువన్,జాయలుకాస్ పదవ తరగతి, నాగేంద్రబాబు,ఏ.నాని 9వ తరగతి పిల్లలు తృతీయ బహుమతి పొందారు. బంక మట్టితో బొమ్మలు 3%ణ% మానుమెంటల్ చేయడంలో సుమన్ పదవ తరగతి జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి పొందారు.సాంప్రదాయ కథలు చెప్పడంలో పూర్ణిమ పదవ తరగతి ప్రోత్సాహక బహుమతిని పొందారు.బాలికల కళాశాల విద్యార్థినులు ఉమ,లీమా,భువనేశ్వరి లు గాత్ర సంగీతంలో ప్రోత్సాహక బహుమతులు పొందారని తెలిపారు. వీరికి సహాయకులుగా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన శ్రీమతి వాణి సోషల్ టీచర్,గణేష్ పిఎస్ టీచర్ లను అభినందనలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్డప్ప నాయుడు,హేమలత,శ్రీనివాసులు, గోవర్ధనరెడ్డి,ఉమాపతి, ధనంజయులు, శౌకత్ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు: ఎస్సై బాలకృష్ణ

నిశ్శబ్దాన్ని చేదిద్దాం: కోర్ ప్రతినిధి తులసి




చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 16 మనం న్యూస్ సమాజంలో ఏ ఒక్కరూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎర్రావారిపాలెం మండల ఎస్సై బాలకృష్ణ యువత కు సూచించారు . మంగళవారం ఎర్రవారిపాలెం ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో కోర్ సంస్థ ప్రతినిధి తులసి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ వ్యాధులు పట్ల అవగాహన లేకపోవడంతో యువత క్షణికాల ఆవేశానికి గురై, ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధుల బారిన పడి,తమ జీవితాలను అర్థాంతరంగా పోగొట్టుకుంటున్నారన్నారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి కోర్ సంస్థ ప్రతినిధి తులసి అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. యుద్ధ ప్రాతిపదికన జరుపుతున్న మీకు తెలుసా? కార్యక్రమంతో ప్రజలు చైతన్యవంతులు అవుతారన్నారు. కోర్ ప్రతినిధి తులసి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలతోనే సిఫిలిస్, గనేరియా, ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధులు వస్తాయని, వాటి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్త పడాలన్నారు. ఇలాంటి సుఖ వ్యాధుల బారిన పడిన వారు చీకటి గదులలోనే మగ్గిపోతున్నారని, అలాంటి నిశ్శబ్ద విప్లవాన్ని ఛేదించడానికి ప్రతి ఒక్కరు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదండ రామి శెట్టి,మోహన్ రావు సునీల్ కుమార్, సుదర్శన్ బాబు, దుర్గా ప్రసాద్,సంస్థ ప్రతినిధి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి స్కూల్ గేమ్స్ విజేత వడమాలపేట





పుత్తూరు సెప్టెంబర్ 16. మనం న్యూస్: వడమాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థల వేదికగా మండల స్థాయి పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్ 14 మరియు 17 బాలబాలికలకు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో వాలీబాల్ కబడ్డీ నిర్వహించడం జరిగింది. అండర్ 14, 17 బాల బాలికలు వాలీబాల్ మరియు కబడ్డీలో వడమాలపేట విజేతలు కాగా, తడుకు ఉన్నత పాఠశాల మరియు ఎస్ బి ఆర్ పురం ఉన్నత పాఠశాల రన్నర్స్ గా నిలిచాయి. గెలుపొందిన జట్ల నుండి మండల జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఈ జట్లు డివిజన్ స్థాయిలో జరిగే పోటీలలో వడమాల పేట మండలం తరపున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట మండల విద్యాశాఖ అధికారులు పద్మావతమ్మ గారు తులసీరామ్ గారు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణానవనీతం గారు మరియు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. మండల జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చెంబకూరు జడ్పీ హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు





రామసముద్రం, సెప్టెంబర్16 మనం న్యూస్: రామసముద్రం మండలం చెంబకూరు జడ్పీ హైస్కూల్లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలోక్రీడా పోటీలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. మండలంలోని విద్యార్థినీ విద్యార్థులందరూ క్రీడలలో ఆసక్తిగా పాల్గొన్నారు.ఈ పోటీలకు చెంబకూరు జడ్ పి హైస్కూల్ వేదిక కావడం, చాలా ఆనందంగా ఉన్నదని ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ, గతంలో చెంబకూరు జడ్ పి స్కూల్ చదువుకొన్న రమాదేవి ఇప్పుడు మన మండలంలో రామసముద్రం జడ్ పి %ష్టుఱ% స్కూల్ కు పి డి గా రావడం చాలా ఆనందంగా ఉన్నదని, అదేవిధంగా ప్రతి విద్యార్థి ఆమెను చూసి మీరు కూడా ఇలాంటి అవకాశాలకు అరుహులు కావాలని, చదువు కు క్రీడలు తోడైతే విద్యార్థుల భవిషత్ బాగుంటుందని అయన అన్నారు. విజేతలు1) అండర్ 14 కబడ్డీ బాలుర విభాగంలో విజేతగా కేసిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండో విజేతగా అరికెల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు.2)అండర్ 14 కోకో బాలుర విభాగంలో విజేతగా మట్లవారిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండో విజేతగా కేసిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు.3) అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలోమొదటి విజేతగా చెంపకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండో విజేతగా కేసిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు.4) అండర్ 14 కోకో బాలికల విభాగంలో మొదటి విజేతగా మట్లవారిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండో విజేతగా కెసిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు.5) అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో మొదటి విజేతగా కేసిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండో విజేతగా మట్లవారిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు. 6) అండర్ 17 వాలీబాల్ బాలికల విభాగంలో మొదటి విజేతగా అరికెల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండో విజేతగా కేజీబీవీ దిన్నిపల్లె విద్యార్థులు నిలిచారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, పీడీలు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని,తద్వారా విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఆంజనేయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, పిడిలో దిలీప్,పార్థ, ఉదయ్, మోహన్, రమాదేవి, మోడల్ స్కూల్ ఇందిరా, స్కూల్ చైర్మన్ శంకర, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలి.

ఎంఈఓ రవి.

సత్యవేడు, సెప్టెంబర్ 16,మనం న్యూస్.ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సత్యవేడు ఎంఈఓ రవి సూచించారు. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఆయన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ రవి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారి వారి అభిరుచికి తగ్గట్టు క్రీడలను ఎంచుకోవాలన్నారు.క్రీడ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టినట్టు ఆయన గుర్తు చేశారు.కేవలం మండల స్థాయికి పరిమితం కాకుండా జిల్లా,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో కూడా పోటీ పడేటట్టు విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆయా పిఈటి మాస్టర్లపై ఉందన్నారు.ప్రతిరోజు విద్యార్థులు ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరిక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు.అంతకు మునుపు ఎంఈఓ టు ఉషా తో కలిసి ఎంఈఓ రవి ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ నేపథ్యంలో కబడ్డీ పోటీల్లో జూనియర్స్,సీనియర్స్కు సంబంధించి విన్నర్గా బాలుర గురుకుల పాఠశాల,వాలీబాల్ పోటీలో జూనియర్స్లో విన్నర్గా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సీనియర్స్లో దాసుకుప్పం జడ్పీ హైస్కూలు విన్నర్స్ గా నిలిచింది. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు,పలువురు పిఈటి మాస్టర్లు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులు కొనుగోలు ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి.

వెటర్నరీ డాక్టర్ దయాకర్.



సత్యవేడు, సెప్టెంబర్ 16,మనం న్యూస్. పశువులు కొనుగోలు ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని సత్యవేడు మండలం ఇరుగుళం వెటర్నరీ డాక్టర్ దయాకర్ పేర్కొన్నారు.మంగళవారం చిన్నఈటిపాకం గ్రామంలో పశువుల కొనుగోలుపై స్వయం సహాయక సంఘ రుణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పశువుల రకాన్ని రైతులు ఎంపిక చేసుకోవాలన్నారు.ప్రధానంగా పాడి ఆవు కొనుగోలు సంబంధించి ఒంగోలు,గిర్రు,జెర్సీ క్రాస్,హెచ్ పి క్రాస్ వంటి రకాలను ఎంపిక చేసుకొని కొనుగోలు చేయాలన్నారు. బర్రె కొనుగోలు విషయంలో నాటు బర్రెలతో పాటు, గ్రేడెడ్ ముర్ర వంటి జాతులకు సంబంధించిన రకాలను పాడి రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు. వీటి ధరలు కూడా వయసును బట్టి 50,000 నుంచి 80 వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.అందువల్ల స్వయం సహాయక సంఘ లబ్ధిదారులు పశువులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని పెంచాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో సంఘమిత్ర సర్గుణ,పలువురు స్వయం సహాయక సంఘం మహిళా రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైయస్ఆర్సీపీ నాయకులు



నారాయణ వనం సెప్టెంబర్ 16 మనం న్యూస్ :తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాయకులు మాజీ మంత్రి వర్యులు పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డిని మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికీ నియోజకవర్గం పరిస్థితిని కూడా వివరించినట్లు పేర్కొన్నారు. సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ వైకాపా స్టేట్ జాయింట్ సెక్రటరీ నిరంజన్ రెడ్డిని నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ మండల నాయకులు వైకాపా రాష్ట్ర సెక్రటరీ గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల ఇంచార్జీ బీరేంద్ర రాజు, సత్యవేడు సర్పంచ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగ జాయింట్ సెక్రటరీ బెల్ట్ రమేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కో ఆప్షన్ మెంబర్ షేక్ మస్తాని,జిల్లా సాంస్కృతిక విభాగ సభ్యులు పళని, మాజీ వైస్ సర్పంచ్ సెంథిల్, సోము, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ వసతి గృహాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి



ఏర్పేడు ,సెప్టెంబర్ 16 మనం నన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వసతి గృహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల కలలో సహకారం చేసేందుకు కష్టపడి చదవాలని అభివృద్ధిలోకి రావాలి అని జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఎం భరత్ కుమార్ రెడ్డి సూచించారు . జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఏం భరత్ కుమార్ రెడ్డి ,సహాయ బీసీ సంక్షేమ అధికారిని జోత్స్న లు ఏర్పేడు ,రేణిగుంట బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలన్నారు. మంచి ఫలితాలు సాధించాలని సూచించారు . మెనూ ప్రకారం ఆహారం లభిస్తోందా లేదా అని ఆరా తీశారు. ఏర్పేడు ,రేణిగుంట 2 సంక్షేమ వసతి గృహాలలో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లా వెంకటేశ్వర్లను వారు అభినందించారు. విద్యార్థుల ప్రగతికి అవసరమైన మెలకువలు సూచనలు ఇచ్చారు

## గండబోయినపల్లి కోటలో శ్రీ సత్యమ్మ తల్లి

దేవి దసరా శరన్నవరాత్రి వైభవం చూతం రారండి.



పీలేరు సెప్టెంబర్ 16 మనం న్యూస్: పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి కోటలో స్వయంబు గా వెలిసిన శ్రీ సత్యమ్మ తల్లి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు వైభవంగా నిర్వహించడానికి ఆలయకమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ కమిటీ ఏర్పడి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు రెండవసారి అంగరంగ వైభవంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి శ్రీ సత్యమ్మ తల్లి కోటను ఆలయాన్నంతా రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరణచేశారు. పీలేరు నియోజకవర్గం తోపాటు ఇతర మండలాలుజిల్లాలకు దసరాఉత్సవాలగురించి ప్రసారమాధ్యమాలద్వారా తెలియజేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలుకలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పదిరోజులు దసరాఉత్సవాలను గ్రామంలోని ఒక్కొక్క రోజు ఒక్కో ఊరువారు అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. ఊరేగింపుగా వచ్చి సారే చీర మేళ తాళాలు డప్పు వాయిద్యలతో ఆలయానికి చేరుకొని నైవేద్యంతోపాటు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కోటలో శ్రీ సత్యమ్మ తల్లి దేవిదసరాశరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామప్రజలు భక్తాదులు నియమనిష్టలతో వైభవంగా నిర్వహించడానికి సంకల్పించారు. ఈ దసరా వేడుకలను శ్రీ సత్యమ్మ తల్లి ఆశీస్సులు ఆశీర్వాదాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయన్నంత ముస్తాబ్ చేస్తున్నామని ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నామని నిత్యము అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి చక్రపాణి కోశాధికారి ప్రభాకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మనసుకు దాసుడు మానవుడు మనసును జయించేవాడు మాధవడు

యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16,మనం న్యూస్. శ్రీకాళహస్తిశ్రీ శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు మంగళవారం కాశీ వన క్షేత్రం పీఠాధిపతి శ్రీ యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీ ప్రసంగిస్తూ గురువు దైవంతో సమానమని, గురు సారధ్యంలో సాధన చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గం లో సాగి మోక్షమార్గాన్ని పొందాలన్నారు. మనసుకు దాసోహం అయ్యేవాడు మానవుడు, మనస్సు ను జయించే వాడే మాధవుడని, మనస్సు ను జయించిన మహాత్ములే గురువులని, గురువులే మాధవుల ప్రతిరూపమని గురువు ఎడల భక్తి భయంతో ఉంటూ భక్తి యోగం సాధన ద్వారా ముక్తి యోగం పొందాలని సూచించారు. ప్రవచనాలు ముగింపు సందర్భంగా శుక బ్రహ్మ ఆశ్రమం తరఫున ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీని ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాతాజీని ఘనంగా సత్కరించి శ్రీకాళహస్తీశ్వరుని జ్ఞాపికను బహూకరించి ఆశీర్వాదం పొందారు. మాతాజీని పలువురు సత్కరించి ఆశీస్సులు పొందారు.

## ఓజోన్ పొర - పరిరక్షణ కై అవగాహన





తిరుపతి విద్య సెప్టెంబర్ 16 మనం న్యూస్ : " అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ విద్యార్థినులతో మాట్లాడుతూ మనము ఓజోన్ పొరను కాపాడుకోవడానికి కాలుష్యాన్ని కలిగించే రసాయనాలను తగ్గించాలని, మన రోజువారి జీవనశైలిలో ఏసి, రిఫ్రిజిరేటర్ మరియు అన్ని రకాల స్ప్రే లలో వాడే క్లోరో ఫ్లోరో కార్బన్లను తగ్గించాలని తెలిపారు. క్లోరో ఫ్లోరో కార్బన్లు రసాయన ఓజోన్ పొరలో రంధ్రాలను ఏర్పరుస్తాయి. దీని ఫలితంగా సూర్యకాంతి నుండి వెలువడే అల్ట్రా వైలెట్ కిరణాలు భూమి మీద పడటం వలన చర్మవ్యాధులు, అంధత్వం వస్తాయి మరియు జీవ సంపద నశిస్తుంది. కాబట్టి యువత నడుం బిగించి వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థినులకు తెలియజేస్తూ మాంట్రియల్ ప్రోటోకాల్ గురించి తెలియజేశారు. ఎకో క్లబ్ కన్వీనర్ డా బి జ్యోతి మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణత వలన సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు భూమిని చేరడం వలన మొక్కల పెరుగుదల మరియు జీవక్రియలు దెబ్బతింటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి జ్ఞాన ప్రసూన, డా వరప్రసూన, డా యామిని, డా కే శిరీష, డా పి శ్రీలత, డా శిరీష, డా శ్యామల, డా. వి కృష్ణవేణి, డా, భారతి, శ్రీమతి సుహాసిని, డా. చంద్రశేఖర్, డా. బి భారతి మరియు డీ కే భావన తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ పంటలపై చర్యలు తీసుకోండి.



ఎస్ఆర్ పురం సెప్టెంబర్ 16 మనం న్యూస్..ఆంధ్రప్రదేశ్ సి ఎన్ ఎఫ్ స్టాఫ్ ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు మండలం లో ముకల్తూరు గ్రామం లోని మూర్తి అనే రైతు మామిడి లో అంతర పంటలుగా ఎటిఎం, ఏ గ్రేడ్, పీఎండ్స్ మోడల్ ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ సీఎన్ అఫ్ స్టాఫ్ చంద్రశేఖర్ మరియు చిత్తూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు ఆధ్వరంలో మంగళవారం ఎస్ ఆర్ పురం మండలం లో మంగుంట గ్రామంలో ఫార్మర్ భాస్కర్ రెడ్డి ఏ గ్రేడ్ వేరుశెనగ యువర్నల్ మోడల్ ని విజిట్ చేసి రైతులకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ నాంచారమ్మా మార్కెటింగ్ మునీరా డిజిటల్ ఇంటన్ రేవతి ,ఎంటి హనుమంత్ రెడ్డి హేమావతి , డీ ఎం ఎం టి ధనలక్ష్మి మరియు ఏపీసీన్ప్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు..

## డిసిఎంఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కన్నుమూత...





సోదరుడి భౌతిక కాయాన్ని అంబులెన్స్‌లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పనపారంకు తీసుకువచ్చారు...
దారిపొడవునా ప్రజలు, కార్యకర్తలు కన్నీరు పెట్టుకుని నివాళులర్పించారు...
బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్వగ్రామం పనబాకంలో అంత్యక్రియలు జరుగును...

చంద్రగిరి, సెప్టెంబర్ 16 మనం న్యూస్ఉమ్మడి చిత్తూరు జిల్లా డిస్ట్రిక్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (%ణజమీు%) చైర్మన్, చంద్రగిరి మండల టిడిపి మాజీ అధ్యక్షుడు, వనపారంకు చెందిన పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఈరోజు వేకువజామున తుదిశ్వాస విడిచారు. ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యానికి గురైన ఆయన మొదటగా వేలూరు సిఎంసిలో చికిత్స పొందారు. ఆపై మెరుగైన వైద్యం కోసం చెన్నై గ్లోబల్ హాస్పిటల్ కు తరలించారు. చివరకు మృత్యువుతో పోరాడి ఓడిపోయారు. ఆయన మరణం చంద్రగిరి మండలంతో పాటు జిల్లా రాజకీయ వర్గాలను, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. సమాచారం అందుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చెన్నైకి చేరుకుని, పల్లినేని భౌతికకాయాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామం పనభాకం కు బయలుదేరారు. బైపాస్ లోని సి మల్లవరం జంక్షన్ నుండి పి ఎల్ ఆర్ రోడ్డు మీదుగా తొండవాడ నుండి అభిమానుల అర్ధనాదాలు, బాణాసంచా కాలుస్తూ "అమర్హే" నినాదాల నడుమ ర్యాలీగా అంబులెన్స్ చంద్రగిరి టవర్ క్లాక్ వద్దకు చేరుకుంది. పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కన్నీళ్ళతో సుబ్బన్నకు నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ కొనసాగగా, దారిపొడవునా గ్రామాల ప్రజలు అంబులెన్స్ వద్దకు చేరుకుని గుండెలవిసేలా విలపించారు. వనపారంలో ఆయన భౌతికకాయానికి కుటుంబ సభ్యులు ముందుగా పూలమాలలు అర్పించారు. ఆపై ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, పులివర్తి వినిల్ తో పాటు పలువురు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, నా సోదరుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఇక లేరనడం జీర్ణించుకోలేని విషయం. కార్యకర్తలకు అండగా నిలిచి, టిడిపి బలోపేతానికి ఆయన చేసిన సేవలు, కృషి అపారమైనవి. అందరినీ కలుపుకుని నడిపే వ్యక్తిత్వం, సహాయం చేయడంలో ముందుండే ఔదార్యం ఆయనలో ప్రత్యేకం. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరని లోటు అంటూ భావోద్వేగానికి గురయ్యారు.నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, డీసీఎంఎస్ అధికారులు, రాజకీయ వర్గాలు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున చేరుకుని పల్లినేని సుబ్రమణ్యం నాయుడు భౌతికకాయానికి నివాళులర్పించారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటించాలి: సీఐ అనిల్ కుమార్





కలికిరి సెప్టెంబర్ 17 మనం న్యూస్ :ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సీఐ. అనిల్ కుమార్ పేర్కొన్నారు. కలికిరి పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఆటో డ్రైవర్ లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఆర్.సీ, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దొంగ ఓట్లను అరికట్టా లని సంతకాల సేకరణ.



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16,మనం న్యూస్. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకుతిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. చిరంజీవిల ఆధ్వర్యంలో మంగళవారం భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న దొంగ ఓట్లను అరికట్టండి %-% ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అనే పోరాటానికి బలాన్ని చేకూర్చే విధంగా, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరిగే సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు. దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని పరిస్థితి మన దేశంలో లేనందుకు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు చాలా చింతిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్రం సంపాదించుకొని దేశం సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని రచించుకుని ప్రజలకు ఓటు హక్కు కల్పిస్తే అటువంటి ఓటు హక్కును కూడా ప్రజలు సక్రమంగా వినియోగించుకోకుండా ఈవీఎం మిషన్లను పెట్టి ఓట్లను ట్యాంపరింగ్ చేస్తూ ఉదాహరణకు హర్యానా రాష్ట్రంలో తీసుకోవచ్చని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రాహుల్ గాంధీ పోరాటానికి పెద్ద ఎత్తున మద్దతు పలకటం చాలా సంతోషకరమైన విషయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాహన మిత్ర పథకానికి ధరఖాస్తులు చేసుకోండి.

ఎంపీడీవో భానుమూర్తి రావు.



కలికిరి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : ప్రజా రవాణా వాహనాలైన ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్ల కు ఆర్థిక చేయూత కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాహన మిత్ర పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడీవో భానుమూర్తి రావు కోరారు. ఈ నెల 17 వ తేదీ నుండి 19 వ తేదీ లోపు తమ వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలతో సమీప గ్రామ సచివాలయాల్లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. 22 వ తేదీ లోపు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి 24 వ తేదీ లోపు తుది జాబితా ను రూపొందిస్తారని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అక్టోబర్ 1 వ తేదీన 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారని తెలిపారు.

## మహిళను మోసం చేసిన ముద్దాయికి కఠిన శిక్ష..

జీవిత ఖైదు - 80,000 రూపాయలు జరిమాన



అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం రాళ్ల చెరువుపల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన 22 ఏళ్ల మహిళను దాంట్ల విజయ్ కుమార్ (వయస్సు 42, పా వి రె డ్డి వ ల్లి, ఓ బు ల వా రి వ ల్లి మండలం) మోసం చేసి సహజీవనం చేశాడు. మహిళ 8 నెలల గర్భవతిగా ఉన్న సమయంలో పెద్దల సమక్షంలో సిద్దులయ్య స్వామి దేవాలయం వద్ద వివాహం జరిగినట్లు నమ్మించాడు.కానీ అప్పటికే విజయ్ కుమార్ కు భార్య ఉన్న విషయం బయటపడింది.తర్వాత మహిళ మెడలో ఉన్న తాళిబొట్టు, కాళ్ల మెట్టెలు బలవంతంగా లాక్కొని, కడుపులో ఉన్న బిడ్డను చంపేస్తానని బెదిరించాడు.బాధితురాలు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ జరిపారు. కోర్టు న్యాయమూర్తి, కడప గారు విచారణ చేసి, ముద్దాయికి జీవిత ఖైదు-రూ. 80,000/- జరిమానా విధించారు.అధికారుల కృషి తనిఖీ %డ% ఛార్జ్ షీట్ : హెచ్. డాక్టర్ నాయక్ (ఎస్ఐ), ఎ. ఆనందరావు (ఇన్స్పెక్టర్, ప్రస్తుత అధికారులు : పి. వెంకటేశ్వర్లు (సీఐ, రైల్వే కోడూరు రూరల్), పి. మహేష్ (ఎస్ఐ, ఓబులవారిపల్లి) అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ : శ్రీమతి ఎం. యాస్మీన్ బేగం, %ఎ××ాణజీ% కోర్టు, కడప కోర్ట్ సిబ్బంది : పిసి 862 టి.వెంకట రమణ, పిసి 2881 వై.విశ్వనాథ్ కేసు పర్యవేక్షణ : రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే, ఐపీఎస్ గారు.జిల్లా ఎస్పీ అభినందనలు..జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు, కేసులో న్యాయం సాధించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ బృందం, కోర్టు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.మహిళల రక్షణ కోసం కఠిన చర్యలు, వేగవంతమైన విచారణ, గుడ్ ట్రయల్ మానిటరింగ్ కొనసాగుతాయని తెలిపారు.

## పోక్సో కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాల జైలు శిక్ష.

రూ.20,000/- జరిమానా విధించిన కోర్టు.

అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికపై మానభంగం చేసిన కేసులో కోర్టు తీర్పు వెలువడింది.నిందితుడు జడపాల వెంకటరమణ ఏ రమణ (35) పై రాయచోటి అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో 05.11.2021న, బాలిక తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదై, విచారణ అనంతరం కోర్టు కఠిన శిక్షను విధించింది.%రి

## వాయులింగేశ్వరుని దర్శించుకున్న పత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ.



శ్రీకాళహస్తి సెప్టెంబర్ 16,మనం న్యూస్. దక్షిణ కైలాసంగా పేరుగాంచిన వాయులింగేశ్వరుని పత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనము, మేధాగురుదక్షిణా మూర్తిసన్నిధిలోవేదపండి తులతోఆశీర్వచనం తోపాటు తీర్థప్రసాదాలను, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ రవి, శేఖర్,ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.